**ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను**

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. బీర్కూర్. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, డోంగ్లీ, మహమ్మద్‌నగర్, ఎల్లారెడ్డి మండలాలకు రిపోర్టర్‌లు కావలెను.

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

**96665 56646**



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

**నిజామాబాద్ కామారెడ్డి**

సోమవారం, ఫిబ్రవరి 16, 2026 పేజీలు: 7


## కామారెడ్డి మున్సిపల్‌పై

# కాంగ్రెస్ జెండా?

## మున్సిపల్ చైర్మన్ రేసులో ముగ్గురు?



కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి15 కామారెడ్డి మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగర ఉన్నట్టు విశ్వసనీయ సమాచారం. కాంగ్రెస్ పార్టీ19 స్థానాలు తెలుసుకోగా, ముగ్గురు స్వతంత్రులు కాంగ్రెస్ పార్టీకి జై కొట్టడంతో కామారెడ్డి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ బలం 22 కు చేరింది, కామారెడ్డి మున్సిపాలిటీలో మొత్తం 49 స్థానాలు ఉన్నాయి, అందులో మ్యాజిక్ ఫిగర్ 25 కాగా ముగ్గురు కౌన్సిలర్ రా మద్దతు కోసం ప్రయత్నాలు చేసింది. చివరకు ఒక పార్టీకి చెందిన ముగ్గురు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీకి సపోర్ట్ చేస్తున్నట్టు సమాచారం. అయితే కాంగ్రెస్ పార్టీకి చెందిన మున్సిపల్ చైర్మన్ రైస్ లో ముగ్గురు, అందులో కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొందిన ఇద్దరు వ్యక్తులు, స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందిన వారు ఒకరు మున్సిపల్ చైర్మన్ రైస్ లో ఉన్నారు, ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ అనుచరుడికి దక్కే అవకాశం ఉందని సమాచారం.

-మిగతా 2లో..

# యథేచ్ఛగా మట్టి దందా

-గుట్టలు తవ్వి.. మొరం తరలింపు

-ఆదివారం సెలవు అనుమతి లేకున్నా రెచ్చిపోతున్న మొరం మాఫియా

-అటువైపు కన్నెత్తి చూడని అధికారులు



**బాన్సువాడ ఆర్ సి/బీర్కూర్ ఫిబ్రవరి 15( ప్రజా జ్యోతి)**

మొరం దందా యథేచ్చగా సాగుతోంది. బాన్సువాడ మండలం కొల్లూర్, సోమేశ్వర్, బోర్లం, రాంపూర్, దేశాయిపేట, బీర్కూరు మండలం చించోలి, కిష్టాపూర్, రైతునగర్, తిమ్మాపూర్, నసురుల్లాబాద్ మండలం రాములు గుట్ట, కోటగిరి మండలం రాయకూర్, కొత్తపల్లి, వర్ని మండలం తగిలేపల్లి, లక్ష్మాపూర్ ప్రాంతాల్లో గుట్టలను తవ్వేస్తున్నారు. రాత్రివేళల్లో మొరం అక్రమంగా రవాణా చేస్తున్నారు. వెంచర్లకు, ఇళ్ల, ఇతర నిర్మాణాల కోసం దీనిని

-మిగతా 2లో..

# బీఆర్ఎస్ ఎవరి వైపు?

**బిజెపికి సపోర్ట్ చేస్తుందా?,కాంగ్రెస్‌కు సపోర్ట్ చేస్తుందా?**



కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 15 కామారెడ్డి మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ ఎవరి వైపు అనేది నేటితో తేలనుంది. మున్సిపల్

-మిగతా 2లో..

## నూతన వైభవంతో

# సిద్ధ రామేశ్వరాలయం

- శివనామ స్మరణతో మారుమోగిన ఆలయ ప్రాంగణం
- సుదూర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తుల రాక
- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన కామారెడ్డి కూచిపూడి కళ క్షేత్రం



2 లో

# యథేచ్ఛగా మట్టి దందా

తరలిస్తున్నారు. సొంత అవసరాల కోసం మట్టి, మొరం తవ్వకాలు జరిపినా తప్పనిసరిగా రెవెన్యూ గానీ గనులశాఖ నుంచి గాని అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా తవ్వకాలు జరుపుతున్నారు. దీంతో ఈ ప్రాంతాలు క్వారీలను తలపిస్తున్నాయి.

కరిగిపోతున్న గుట్టలు

గతంలోనూ ఈ ప్రాంతాల్లో పలుచోట్ల మొరం తవ్విన ఆనవాళ్లున్నాయి. ఏళ్ల నాటి గుట్టలను కొల్ల గొడుతున్నారు. ఎత్తైన గుట్టలు కనుమరుగవు తున్నాయి. సహజ సిద్ధమైన గుట్టలపై ఉన్న చెట్లు కూడా తొలగించి భారీ యంత్రాలతో తవ్వి టిప్పర్ల ద్వారా తరలిస్తున్నారు. అధికారులకు తెలిసినా వీటిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలున్నాయి.

ప్రభుత్వ ఆదాయానికి గండి... ఇలాంటి తవ్వకాలతో సహజసిద్ధంగా ఏర్పడిన గుట్టలు ఆనవాళ్ళు కోల్పోతున్నాయి. పర్యావరణానికి ముప్పు వాటిల్లుతోంది. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండి పడుతోంది. రాయల్టీ, సీనరేజీ కింద ఫీజులు కట్టిన తర్వాతే తవ్వకాలు జరపాల్సి ఉంటుంది. ప్రభుత్వానికి ఆదాయం రాకపోగా గుట్టలు కనుమరుగవుతున్నాయి. అడపాదడపా కేసులు నమోదు చేస్తున్నా దందా మాత్రం ఆగడం లేదు. కేసులు కాగానే కొన్నాళ్లు స్తబ్దుగా ఉండి తిరిగి మళ్లీ తవ్వేస్తున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం పట్టించుకుని ఈ అక్రమ తవ్వకాలు, రవాణాకు అడ్డు కట్ట వేయాల్సిన అవసరం ఉంది.

# భారత్‌కు శివరాత్రి... పాక్‌కు కాళరాత్రి

## ఇషాన్ కిషన్ తుఫాన్ ఇన్నింగ్స్
## భారత బౌలర్ల దాటికి బ్యాట్‌లెత్తేసిన పాకిస్తాన్
## హిస్టరీ రిపీట్!
## దాయాదుల పోరులో భారత్ విజయం

సదాశివనగర్ ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి)



క్రికెట్ ప్రపంచం ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన భారత్--పాకిస్తాన్ సమరంలో టీమిండియా మరోసారి తన ఆధిపత్యాన్ని చాటుకుంది. శివరాత్రి పర్వదినాన భారత అభిమానులకు పండుగలా మారిన ఈ మ్యాచ్‌లో పాకిస్తాన్‌కు మాత్రం కాళరాత్రిగా మారింది.

మొదట బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు యువ వికెట్‌కీపర్ బ్యాట్స్‌మన్ ఇషాన్ కిషన్ మెరుపు ఆరంభం ఇచ్చాడు. ఆరంభం నుంచే దూకుడుగా ఆడిన ఇషాన్ కిషన్, పాకిస్తాన్ బౌలర్లపై ఎటువంటి భయం లేకుండా దాడి చేశాడు. కవర్ డ్రైవ్‌లు, పుల్ షాట్లు, భారీ సిక్సర్లతో స్టేడియాన్ని మార్మోగించాడు. అతని తుఫాన్ ఇన్నింగ్స్‌తో భారత్ భారీ స్కోర్ దిశగా దూసుకెళ్లింది.

మధ్యవరుసలో ఇతర బ్యాట్స్‌మెన్‌లు కూడా సహకరించడంతో నిర్ణీత ఓవర్లలో భారత్ పోటీదారులకు అందని లక్ష్యాన్ని నిర్దేశించింది.

అనంతరం భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్తాన్ జట్టుకు భారత బౌలర్లు చుక్కలు చూపించారు. ప్రారంభం నుంచే కట్టుదిట్టమైన బౌలింగ్‌తో వికెట్లు కూల్చారు. స్వింగ్, యార్కర్లు, స్పిన్ మాయాజాలంతో పాకిస్తాన్ బ్యాట్స్‌మెన్ ఒక్కొక్కరుగా పెవిలియన్ బాట పట్టారు.

టాప్ ఆర్డర్ కుప్పకూలడంతో పాకిస్తాన్ జట్టు ఒత్తిడిలో పడిపోయింది. మధ్యవరుస కూడా నిలబడలేకపోవడంతో మ్యాచ్ ఏకపక్షంగా మారింది. చివరకు భారత బౌలర్ల దాటికి పాకిస్తాన్ జట్టు బ్యాట్‌లెత్తేసింది.

ఈ విజయంతో భారత్ మరోసారి పాకిస్తాన్‌పై తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. అభిమానులు సంబరాల్లో మునిగిపోయారు. సోషల్ మీడియాలో కూడా "హిస్టరీ రిపీట్" అంటూ కామెంట్లు వెల్లువెత్తాయి.

మొత్తానికి శివరాత్రి రోజు భారత్‌కు పండుగవాతావరణం నెలకొనగా, పాకిస్తాన్‌కు మాత్రం చేదు అనుభవంగా మిగిలింది. టీమిండియా ఘన విజయం సాధించి అభిమానుల గుండెల్లో మరోసారి చిరస్థాయిగా గుర్తుండిపోయేలా చేసింది .

# సైబర్ నేరగాళ్ల కొత్త ట్రాప్

ప్రేమ అనేది విశ్వాసంపై నిలిచే బంధం కానీ ఆ విశ్వాసాన్ని దుర్వినియోగం చేసే వలలో పడకుండా జాగ్రత్తగా ఉండటం యువతకు అత్యవసరం. వాలెంటైన్స్ డే ఆనందంగా జరుపుకోవాలి గానీ, అప్రమత్తతను మరవకూడదు. వ్యాలెంటైన్ అంటే ప్రేమ బహుమతులు, బావోద్వేగాల వేడుక. అయితే ఇదే సందర్భాన్ని కొన్ని సైబర్ మోసగాళ్లు అవకాశంగా మార్చుకుంటున్నారు. సోషల్ మీడియా, డేటింగ్ యాప్‌లు, మేసేజింగ్ ప్లాట్‌ల ద్వారా పరిచయం పెంచుకుని భావోద్వేగాలను వాడుకుని దోచుకునే ఘటనలు పెరుగుతున్నాయి.



ఫేక్ ప్రొఫైల్‌లతో పరిచయాలు..

ప్రత్యేకంగా యువతనే లక్ష్యంగా చేసుకుని షేక్ ప్రొఫైల్‌లతో పరిచయం మొదలుపెట్టి, కొద్ది రోజుల్లోనే ప్రేమ పేరుతో దగ్గరవుతున్నారు. ఆ తర్వాత విదేశాల్లో గిఫ్ట్ పేరుతో డబ్బు అడగడం, వ్యక్తిగత ఫొటోలు పంపించమని ఒత్తిడి చేయడం వంటి ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో వీడియో కాల్స్‌ను రికార్డు చేసి బ్లాక్ మెయిల్ చేసే కేసులు కూడా నమోదవుతున్నాయి.ఆర్థిక లావాదేవీలు చేయొద్దు..

సైబర్ క్రైమ్ విభాగం అధికారుల ప్రకారం, పరిచయం అయిన వ్యక్తుల నిజ స్వరూపం తెలుసుకోకుండా ఆర్థిక లావాదేవీలు చేయడం ప్రమాదకరం. తెలియని లింకులు క్లిక్ చేయకూడదని, వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని సూచిస్తున్నారు. మోసపోయినట్లయితే వెంటనే 1990 హెల్ప్‌లైన్ లేదా సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని సైబర్ సెక్యూరిటీ అధికారులు సూచిస్తున్నారు.

# బీఆర్ఎస్ ఎవరి వైపు?

ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ 19 స్థానాలు గెలుచుకొని ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులతో కలుపుకొని కాంగ్రెస్ పార్టీకి బలం 22 కు చేరుకుంది. మ్యాజిక్ ఫిగర్ 25 కావాలంటే ఇంకా ముగ్గురు కౌన్సిలర్ బలం కావాలి. అదే బిజెపి పార్టీకి 16 స్థానాలు గెలుచుకొని ఒకటి ఎక్స్ అఫీషియో సభ్యులు కలుపుకుంటే బిజెపికి 17స్థానాలు, బిఆర్ఎస్ పార్టీకి 11 స్థానాలు ఉన్నాయి. ఈ 11 స్థానాలు కీలకం. ముఖ్యంగా బిఆర్ఎస్ పార్టీ బిజెపితో కలిసి చైర్మన్ అభ్యర్థి బిజెపి. వైస్ చైర్మన్ అభ్యర్థి బీఆర్ఎస్ కి ఇస్తామని బిజెపి నుండి రాయబారాలు జరుగుతున్నాయి. గత రెండు రోజుల నుండి బిజెపి కౌన్సిలర్లు మహారాష్ట్ర వెళ్లారని సమాచారం ఉంది. మరి కామారెడ్డి చరిత్రలో ఇప్పటివరకు మున్సిపల్ పై బిజెపి జెండా ఎగరవేయలేదు. మరవైపు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎలాగైనా మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని చూస్తుంది. మరి బిఆర్ఎస్ పార్టీ ఎవరు వైపు ఉన్నది అనేది చర్చ నీ అంశంగా మారింది. బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు ఆదివారం మేము అధికార పార్టీకి సపోర్ట్ చేయలేము అని నలుగురు కౌన్సిలర్లు, మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ వీడియో రిలీజ్ చేశారు. చూడాల మరి కామారెడ్డి మున్సిపల్ పై ఏ జెండా ఎగురుతుందో చూడాలి.

## నూతన వైభవంతో
# సిద్ధ రామేశ్వరాలయం



కామారెడ్డి (ఆర్ సి) ఫిబ్రవరి 15 బిక్కనూరు (ప్రజాజ్యోతి)


బిక్కనూరు పట్టణంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న దక్షిణ కాశి శ్రీ సిద్ధ రామేశ్వర ఆలయంలో మహాశివరాత్రి పురస్కరించుకొని అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారిని అభిషేకించి పూజలు చేశారు. దూర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

**ప్రత్యేక ఆకర్షణగా కళాక్షేత్రం వారి ప్రదర్శన**

మహాశివరాత్రి ని పురస్కరించుకొని ఆలయంలో భజన,జాగరణ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ఆలయ ప్రత్యేకతను నలుమూలలా చాటే విధంగా సాంస్కృతిక కార్యక్రమాన్ని కామారెడ్డి కళాక్షేత్రం వారిచే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు తమ కళా నైపుణ్యాలను ప్రదర్శించి భక్తుల మనసులు దోచుకున్నారు. ఆలయ చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా ఈ సాంస్కృతిక ప్రదర్శన చేయడం చాలా బాగుందని భక్తులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమాన్ని ఈవో శ్రీధర్ చైర్మన్ తాటిపాముల లింబాద్రి ఆధ్వర్యంలో, బూర్ల రేణు కుమార్ సహాయ సహకారాలతో ఆలయంలో కూచిపూడి కళాక్షేత్రం కామారెడ్డి కనకతార, ప్రతాప్ గౌడ్, వారి శిష్య బృందంచే సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.

# మానవ జీవితానికి సార్ధకత సేవే మార్గమే




## - జన్మదినం సందర్భంగా 80 వ సారి రక్తదానం చేసిన డాక్టర్ బాలు

**కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 15. (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కెబీసీ రక్తనిధి కేంద్రంలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తన జన్మదినం సందర్భంగా 80 వ సారి రక్తదానం చేయడం జరిగింది.

ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ 2007వ సంవత్సరంలో కామారెడ్డి రక్తదాతల సమూహాన్ని ఏర్పాటు చేసి నేడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి రక్తాన్ని అందజేయడం కోసం కృషి చేస్తున్నామని, ఇప్పటివరకు 25 వేల యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగిందని, తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఐదు వేలకు పైగా యూనిట్లను సేకరించి భారతదేశంలోనే తక్కువ సమయంలో ఎక్కువ యూనిట్ల రక్తాన్ని సేకరించిన సంస్థగా గుర్తింపు పొందడం జరిగిందని అన్నారు.మానవ జీవితానికి సార్ధకత సేవా మార్గమే అని ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు, మనం నిస్వార్ధంగా చేసే సేవయే మనకు ఆ భగవత్ అనుగ్రహాన్ని మరింతగా దగ్గరకు చేస్తుందని యువత సామాజిక సేవలో భాగస్వాములు కావాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్, కామారెడ్డి రక్తదాతల సమూహ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుట్ల అనిల్ కుమార్,జమీల్ హైమద్, డాక్టర్ వేద ప్రకాష్,పర్ష వెంకటరమణ లు పాల్గొనడం జరిగింది.

# మహాశివరాత్రి సందర్భంగా ఆలయాల్లో కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు





## - మద్దికుంట బుగ్గ లింగేశ్వర స్వామి ఆలయంలో రథోత్సవాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ

కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 15. (ప్రజాజ్యోతి)

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని మద్దికుంట గ్రామంలోని బుగ్గ లింగేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న ఉత్సవాలను జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర, స్వయంగా సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, ప్రశాంత వాతావరణంలో స్వామివారిని దర్శించుకునేలా పోలీస్ శాఖ తరపున ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు ఆయన తెలిపారు.

ఈ సందర్భంగా బుగ్గ రామేశ్వర లింగ ఆలయంలో నిర్వహిస్తున్న రథోత్సవాన్ని జిల్లా ఎస్పీ సంప్రదాయబద్ధంగా గుమ్మడికాయ కొట్టి ప్రారంభించారు. రథోత్సవంలో పాల్గొన్న భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామివారిని దర్శించుకోవడం జరిగింది.భక్తుల సౌకర్యార్థం ఆలయ పరిసరాల్లో తగిన సంఖ్యలో పోలీసు సిబ్బందిని నియమించి, ట్రాఫిక్ నియంత్రణ, క్యూ లైన్ నిర్వహణ, భద్రతా చర్యలను సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రతి భక్తుడు సురక్షితంగా, ప్రశాంతంగా స్వామివారిని దర్శించుకోవడం పోలీస్ శాఖ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు.అలాగే, తాడువాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని సంతాయిపేట భీమేశ్వర ఆలయం వద్ద ఏర్పాటు చేసిన బందోబస్తును కూడా జిల్లా ఎస్పీ పరిశీలించారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందికి అవసరమైన సూచనలు ఇచ్చి, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సేవలందించాలని ఆదేశించారు. విధుల్లో నిబద్ధతతో పనిచేస్తున్న పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

మహాశివరాత్రి సందర్భంగా జిల్లాలోని అన్ని ఆలయాల్లో భక్తులు సురక్షితంగా, ప్రశాంతంగా స్వామివారిని దర్శించుకునేలా జిల్లా పోలీస్ శాఖ అన్ని విధాలుగా చర్యలు తీసుకుంది. భక్తులు పోలీస్ శాఖకు సహకరించి, పరస్పర సామరస్యంతో ఉత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

**సదాశివనగర్ ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి)**

బంజారా సమాజ ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తులు సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రత్యేక పూజలు, భజనలు, కీర్తనలు నిర్వహించి ఆయన బోధనలు స్మరించుకున్నారు.

ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. సేవాలాల్ మహారాజ్ సమాజంలో ఐక్యత, నైతిక విలువలు, సత్యనిష్ఠ, సేవా భావం పెంపొందించడానికి చేసిన కృషిని కొనియాడారు. బంజారా సమాజ అభ్యున్నతికి ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని తెలిపారు.యువత పెద్ద సంఖ్యలో పాల్గొని సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు జయంతి వేడుకల్లో పాల్గొని సేవాలాల్ మహారాజ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.



# బండ రామేశ్వరపల్లిలో ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు...

## - ఘనంగా శివపార్వతుల కళ్యాణం..





**కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 15. (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలంలోని బండ రామేశ్వరంపల్లి లో మహాశివరాత్రి ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. రాజరాజేశ్వర స్వామి స్వయంభు మహాక్షేత్రం లో భక్తులు ఉదయం నుండి అర్ధరాత్రి వరకు భక్తుల శివనామ స్మరణలతో ఉత్సవాలు వేదం బ్రాహ్మణుల మంత్రోత్సరాల మధ్య, తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించారు. ఈ ఆలయముకు చరిత్ర కలిగిన ఆనవాళ్లు ఉన్నాయి. స్వయంభు మహాక్షేత్రం గా వెలసిన ఈ ఆలయంలో పూజలు చేసే భక్తులకు కోరుకున్న కోరికలు నెరవేరుతాయని ఈ ప్రాంత ప్రజలకు నమ్మకం. ఆలయం కు వచ్చిన భక్తులకు అల్పాహారం, పాలు అందజేశారు. ఈ ఆలయం పురాతనమైన రాతితో చెక్కబడింది. శివరాత్రి మహా పర్వదినాన శివపార్వతుల కళ్యాణం, కోడి నాగుల ను ఆలయం చుట్టూ తిప్పడం ఆనవాయితీగా వస్తుంది. గ్రామంలో రథోత్సవం, 16న జాతర చక్కర తీర్థం, భక్తులకు మధ్యాహ్నం అన్నదానం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భాషెట్టి నాగరాజ్, ఆలయ కమిటీ అధ్యక్షులు బా శెట్టి బుజ్జమ్మ నరేందర్, రావులపల్లి కమల శ్రీహరి గుప్తా, అర్చకులు గురుదేవ్ మహేష్, సిద్దయ్య, ఆలయ కమిటీ గ్రామ ప్రజలు భక్త బృందం పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ కోదండరామచంద్ర స్వామి ఆలయాన్ని సందర్శించిన పరశురాం మహారాజ్ నిర్మాణ పనులపై సమీక్ష

**గాంధారి, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని తిప్పారం తాండాలో నిర్మాణంలో ఉన్న శ్రీశ్రీశ్రీ కోదండరామచంద్ర స్వామి ఆలయాన్ని నాందేడ్‌కు చెందిన పరశురాం మహారాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో కొనసాగుతున్న నిర్మాణ పనులను పరిశీలించి, పనుల నాణ్యత మరియు వేగం పెంచే దిశగా సంబంధితులకు తగు సూచనలు చేశారు.గ్రామ ప్రజల సహకారంతో ఆలయాన్ని అభివృద్ధి చేసి భక్తి భావనలను పెంపొందించాలనే ఉద్దేశంతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. ఆలయ అభివృద్ధికి గ్రామ బూర్గుల్‌కు చెందిన వీరయ్య తమ వంతుగా రూ.5,000 విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గంగారం, బిషన్ లాల్, గోపాల్, పెంటయ్య, తాన్ సింగ్ తదితరులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరశురాం మహారాజ్‌ను ఆలయ కమిటీ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.



# శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా బోగ్ బండార్ కార్యక్రమం

**గాంధారి, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండల కేంద్రంలోని శ్రీ సేవాలాల్ మహారాజ్ మందిరంలో శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు ఆదివారం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోగ్ బండార్ కార్యక్రమం నిర్వహించారు.స్థానిక మందిరం చైర్మన్ కేతావత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. అనంతరం భోగ్ బండార్ కార్యక్రమం ద్వారా భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ మమ్మాయి రేణుక--సంజీవ్, ఎస్ఐ ఆంజనేయులు, మార్కెట్ కమిటీ చైర్మన్ బండారి పరమేష్, స్థానిక నాయక్ భాగ్యనాయక్, కారోబార్ భాస్కర్, లాభన రాష్ట్ర అధ్యక్షులు బస్సి తాన్ సింగ్ నాయక్, ఏఐబిబిఎస్ మండల అధ్యక్షులు బొట్టు మోతిరాం, మాజీ ఎంపీపీలు బాల్ రామ్ నాయక్, దశరథ్ నాయక్, మాజీ సర్పంచ్ మోజీరామ్ నాయక్, సర్దార్ నాయక్, బిషన్ నాయక్, రాథోడ్ హేమ్ సింగ్, సక్రం, హేమ్లా నాయక్, లాభన మండల యువజన అధ్యక్షులు బస్సి నర్సింగ్, రాథోడ్ నెహ్రూ, కె.కె. రవికుమార్, బాధవత్ సురేందర్, సంతోష్ కాటేవాడి, బాధవత్ దేవిసింగ్, దేవిసింగ్ నేరల్, బాధవత్ పరశురామ్, జైత్రం, రాథోడ్ సుభాష్, మంగళ్య గ, అంగోత్ దేవి, సవాయి తదితర గ్రామ నాయకులు, కర్బారులు, ప్రజాప్రతినిధులు మరియు



భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.వక్తలు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ బోధనలు సమాజ ఐక్యతకు, సంస్కృతి పరిరక్షణకు దోహదపడతాయని తెలిపారు. కార్యక్రమం భక్తుల నినాదాలతో ఉత్సాహభరితంగా సాగింది.

# మహాశివరాత్రి సందర్భంగా పార్తివ లింగం దర్శనం





**గాంధారి, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి)**

మహాశివరాత్రి సందర్భంగా గాంధారి మండల కేంద్రం లోని శ్రీ శ్రీ లక్ష్మమమ్మ మందీర్‌లో పార్తివ లింగం (మట్టి లింగం) స్థాపన చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇది వరుసగా 13వ సంవత్సరం కావడం విశేషం.ఆదివారం ఉదయం నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి పార్తివ లింగానికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు, నైవేద్యాలు సమర్పించారు. మంగళహారతులతో పాటు పండ్లు, ఫలాలు సమర్పించి, కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. “జై మాతా”, “జై జై లక్ష్మమమ్మ”, “హర హర మహాదేవ్”, “ఓం నమః శివాయ” నినాదాలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది.ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో పార్తివ లింగం దర్శనం జరగడం భక్తులు అదృష్టంగా భావిస్తారు. సాధారణంగా ఆలయాల్లో బంగారం, పాదరసం, రాతి, వెండి లింగాల దర్శనం జరుగుతుందని, కానీ పార్తివ లింగం పూజకు అధిక ఫలప్రదత ఉందని పండితులు పేర్కొంటున్నారు. ఈ సందర్భంగా శ్రీరాముడు రామేశ్వరం దాములో మట్టి లింగాన్ని స్థాపించి పూజించారని, అలాగే ఆంజనేయుడు తెచ్చిన లింగాన్ని మొదటగా మొక్కినట్లు పురాణాలలో ఉందని వివరించారు.గాంధారీలో మహాశివరాత్రి వేడుకలు భక్తి శ్రద్ధలతో జరగగా, పార్తివ లింగ దర్శనానికి విచ్చేసిన భక్తులకు లబనా సమాజ్ అధ్యక్షులు తాన్ సింగ్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

# బీర్కూర్ యువకుడికి అరుదైన గౌరవం

**ఢిల్లీ ‘హాక్ డిఫెన్స్ సమ్మిట్’లో కొట్టం సందీప్ ప్రసంగం బీర్కూర్ గ్రామ యువకుడు కొట్టం సందీప్ జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు పొందారు.**

**బాన్సువాడ ఆర్ సి/బీర్కూర్ ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి)**



దేశ రాజధాని ఢిల్లీలో ఆదివారం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ‘హాక్ డిఫెన్స్ సమ్మిట్ - 2026’ సదస్సులో ఆయన అతిథిగా పాల్గొని ప్రసంగించారు.పముఖ సంస్థల ఆధ్వర్యంలో సదస్సు

ఢిల్లీ పోలీస్, ఇండియన్ సైబర్ క్రైమ్ కో-ఆర్డినేషన్ సెంటర్ , మరియు ఇండియన్ ఆర్మీ ఇంటెలిజెన్స్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ఈ భారీ సదస్సు జరిగింది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుండి వందలాది మంది సైబర్ భద్రతా నిపుణులు, సాంకేతిక నిపుణులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ నైపుణ్యాలను ప్రదర్శించారు.

సైబర్ నేరాల కట్టడిపై వినూత్న పద్ధతులు గురించి క్లుప్తంగా తెలిపారు

రానున్న రోజుల్లో పెరిగిపోతున్న సైబర్ క్రైమ్ నేరాలను అరికట్టడం, వాటిని సమర్థవంతంగా ఛేదించే దిశగా ఈ సదస్సులో వినూత్నమైన పద్ధతులు మరియు సాంకేతికతలను రూపొందించారు. ఈ కీలక చర్చల్లో బీర్కూర్



యువకుడు సందీప్ పాల్గొని, సైబర్ భద్రతపై తన అభిప్రాయాలను మరియు మెళకువలను పంచుకోవడం విశేషం.

గ్రామంలో హర్షాతిరేకాలు

ఓ మారుమూల గ్రామం నుండి వెళ్లి, దేశ రక్షణ మరియు సైబర్ భద్రతకు సంబంధించిన ఉన్నత స్థాయి సదస్సులో పాల్గొన్న సందీప్‌ను పలువురు ప్రముఖులు అభినందించారు. దేశ సైబర్ భద్రతా నిపుణుల సమక్షంలో బీర్కూర్ యువకుడికి ఈ గౌరవం దక్కడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# శివరాత్రి సందర్భంగా గర్గుల్‌లో శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో పూజలు



**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):**

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గర్గుల్ గ్రామంలో గల శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవాలయంలో స్వామివారి జయంతి అవతరణ దినోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం దేవాలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ వంగాల దేవి ప్రసాద్ ఆచార్యుల ఆధ్వర్యంలో జరిగింది. మహా శివరాత్రి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు, మహా మంగళహారతులు నిర్వహించగా ఆలయం ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది. భజన మండలి సభ్యులు భక్తి గీతాలు ఆలపిస్తూ స్వామివారిని స్తుతించగా, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజా కార్యక్రమాలను విజయవంతం చేశారు.ఈ వేడుకలకు గ్రామ సర్పంచ్ చింతల దివ్య రవితేజ గౌడ్ హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులతో కలిసి ప్రసాదం స్వీకరించారు. ఆలయ పురోహితులు దేవి శ్రీ ప్రసాద్ స్వామివారి మహిమను వివరించి భక్తులకు ఆశీర్వచనాలు అందించారు.

వక్తలు మాట్లాడుతూ మహా శివరాత్రి మరియు వీరబ్రహ్మేంద్ర స్వామి జయంతి ఒకే రోజున రావడం గ్రామానికి విశేషమైన శుభసూచకమని పేర్కొన్నారు. స్వామివారి బోధనలు ధర్మం, న్యాయం, సత్య మార్గంలో నడిచేలా ప్రజలకు దిశానిర్దేశం చేస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. జయంతి అవతరణ దినోత్సవం మహా శివరాత్రి ప్రత్యేకతతో ఆధ్యాత్మిక ఉత్సాహభరితంగా ముగిసింది.

## క్రికెట్ భక్తి: ఒక వినూత్న కలయిక

**కామారెడ్డి రూరల్, ఫిబ్రవరి 15 -- ప్రజా జ్యోతి**

మహాశివరాత్రి జాగరణ సందర్భంగా కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో భక్తి మరియు క్రికెట్ ఉత్సాహం ఒకేచోట కలిసిన అరుదైన దృశ్యం కనిపించింది. గ్రామంలోని శ్రీకాంత్ కంప్యూటర్స్ అధినేత శ్రీకాంత్ యువత కోసం వినూత్నంగా భారీ ప్రొజెక్టర్ ఏర్పాటు చేసి ఇండియా-పాకిస్థాన్ లైవ్ మ్యాచ్‌ను ప్రదర్శించారు.శివరాత్రి జాగరణలో భాగంగా రాత్రంతా జాగారం చేసే యువకులు ఊరి మధ్యలో ఏర్పాటు చేసిన పెద్ద తెర ముందు ఒక్కచోట చేరి మ్యాచ్‌ను ఆసక్తిగా వీక్షించారు. స్టేడియంలో కూర్చుని ప్రత్యక్షంగా మ్యాచ్ చూస్తున్న అనుభూతిని కలిగించేలా సౌండ్ సిస్టమ్‌తో కూడిన ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగుతుండడంతో ప్రతి బౌండరీ, ప్రతి వికెట్‌కు కేరింతలు కొడుతూ టీమ్ ఇండియాను యువకులు ఉత్సాహంగా ప్రోత్సహించారు.భక్తి భావనతో పాటు క్రీడా వినోదాన్ని ఆస్వాదించేలా చేసిన ఈ వినూత్న ప్రయత్నాన్ని గ్రామ పెద్దలు, యువత అభినందించారు. శివరాత్రి జాగరణను మరింత ఉత్సాహభరితంగా మార్చిన శ్రీకాంత్ సేవలను గ్రామస్థులు ప్రశంసించారు.భక్తి, ఐక్యత, క్రీడాస్ఫూర్తి ఆల్ ఇన్ వాన్ గా నిలిచిన ఈ కార్యక్రమం ఇస్రోజీవాడి గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



## క్యాసంపల్లి తండాలో ఘనంగా శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు





### -బోగ్ బండార్ కార్యక్రమం, భక్తుల సందడి
### - తండా నుంచి కామారెడ్డి వరకు బైక్ ర్యాలీ

**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 15 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలంలోని క్యాసం పల్లి తండాలో శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు ఆదివారం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. తండాలోని శ్రీ సేవాలాల్ మహారాజ్ మందిరంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సంప్రదాయంగా నిర్వహించే బోగ్ బండార్ కార్యక్రమం భక్తి వైభవంగా జరిగింది. గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదం పంపిణీ చేయగా, పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు, యువత, మహిళలు పాల్గొన్నారు. కార్యక్రమ ప్రాంగణం భక్తుల నినాదాలతో మార్మోగింది.వక్తలు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ బోధనలు సమాజ ఐక్యతకు, నైతిక విలువలకు, సంస్కృతి పరిరక్షణకు దోహదపడతాయని పేర్కొన్నారు. యువత ఆయన ఆలోచనలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

జయంతి ఉత్సవాల భాగంగా క్యాసం పల్లి తండా నుండి కామారెడ్డి వరకు ఘనమైన బైక్ ర్యాలీ నిర్వహించారు. యువత భారీగా పాల్గొని జెండాలు ఎగురవేస్తూ నినాదాలు చేస్తూ ర్యాలీని ఉత్సాహభరితంగా తీర్చిదిద్దారు. ర్యాలీ మార్గమంతా ప్రజలు స్వాగతం పలికి అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ భూక్య శ్రీనివాస్ నాయక్‌తో పాటు గ్రామ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువకులు మరియు భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.జయంతి వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో సాంప్రదాయబద్ధంగా, శాంతియుతంగా ముగిశాయి.

## ఘనంగా శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు





### భక్తి శ్రద్ధలతో పూజలు - డీజే, న్యూ త్రాళ్లతో ట్రాక్టర్ ఊరేగింపు

**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 15 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలంలోని శబ్దిపూర్ తండాలో శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతిని గ్రామస్తులు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. జయంతి సందర్భంగా తండాలోని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు.అనంతరం సేవాలాల్ మహారాజ్ ఫోటోను ట్రాక్టర్‌పై అలంకరించి, డీజేతో న్యూ త్రాళ్లు వేస్తూ తండా అంతటా ఘనమైన ఊరేగింపును నిర్వహించారు. ఈ ఊరేగింపులో ఆడపడుచులు సంప్రదాయ వేషధారణలో పాల్గొని నృత్యాలు చేస్తూ ఉత్సాహాన్ని నింపారు. గ్రామ పెద్దలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో తండా మొత్తం పండుగ వాతావరణంతో కళకళలాడింది.ఈ కార్యక్రమంలో గోపయ్య కర్బురి, గంగారం నాయక్, ఆలయ చైర్మన్ సేవ్య నాయక్, తండా సర్పంచ్ సీతారాం, ఉప సర్పంచ్ రవీందర్, మాజీ సర్పంచ్ లక్ష్మణ్, ఆలయ పూజారి లాలు, గ్రామ పెద్దలు బి. రాజు తదితరులు పాల్గొన్నారు.

వక్తలు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ బోధనలు సమాజ ఐక్యతకు, సత్యం--ధర్మం మార్గంలో నడవడానికి మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. యువత ఆయన ఆదర్శాలను అనుసరించాలని పిలుపునిచ్చారు.

ఈ జయంతి వేడుకలు భక్తుల నినాదాలు, డీజే సంగీతంతో ఉత్సాహభరితంగా కొనసాగి శాంతియుతంగా ముగిశాయి.

## క్యాసంపల్లి గ్రామంలో మహాశివరాత్రి ప్రత్యేక పూజలు

**కామారెడ్డి రూరల్, ఫిబ్రవరి 15 ప్రజా జ్యోతి**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కామారెడ్డి మండలం క్యాసం పల్లి గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అడపా శ్యామ్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.వేదమంత్రాల నడుమ శివలింగానికి పాలు, పెరుగు, తేనెతో అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక అర్చనలు చేశారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించి భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పించారు. రాత్రి జాగరణ, భజనలు, శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం భక్తిరసంతో నిండిపోయింది.

ఈ సందర్భంగా సర్పంచ్ అడపా శ్యామ్ మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినం గ్రామ ప్రజల్లో ఐక్యత, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. గ్రామాభివృద్ధితో పాటు ధార్మిక కార్యక్రమాలకు కూడా ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు.భక్తుల రద్దీతో క్యాసం పల్లి శివాలయం సందడిగా మారగా, కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.



## కౌసల్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ

### -మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు తన వంతు సాయం





కామారెడ్డి (ఆర్ సి) ఫిబ్రవరి 15 భిక్కనూరు (ప్రజాజ్యోతి)

బిక్కనూరు శ్రీ స్వయంభు సిద్ధ రామలింగేశ్వర ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా భక్తుల కు తన వంతు సాయంగా కౌసల్యాదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెద్ద బచ్చు గారి జ్ఞాన ప్రకాశ్ రెడ్డి సుమారు వెయ్యి మందికి పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుధాకర్, శంకర్, డప్పు రవి తదితరులు పాల్గొన్నారు.

## రైలు నుండి జారి ఒకరి మృతి



ఇందల్వాయి,( ప్రజా జ్యోతి న్యూస్) ఫిబ్రవరి. 15 ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి రైల్వే స్టేషన్ గేటు సమీపంలో గల బ్రిడ్జి వద్ద అకస్మాత్తుగా రైలు నుండి జారి పడటంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు రైల్వే అధికారులు తెలిపారు. మృతుడు మేడ్చల్ డబిల్పుర గ్రామానికి చెందిన ఎండి రఫీ గా గుర్తించారు,మృతుడు నిజామాబాద్ ఫంక్షన్ కు వచ్చి తిరుగుప్రయాణంలో భాగంగా రైలులో వెళ్తున్న సమయంలో డోర్ దగ్గర ఉండడంతోనే ఈ ఘటన జరిగినట్లు తెలిపారు. ఈ కేసు పై దర్యాప్తు నిర్వహించి పూర్తిగా వివరాలు వెల్లడిస్తామని రైల్వే ఎస్సై తెలిపారు

## సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 288వ జయంతి సందర్భంగా భారీ ర్యాలీ

**ధర్పల్లి: ఫిబ్రవరి /15 (ప్రజా జ్యోతి)**

ధర్పల్లి మండల కేంద్రంలోనీ అన్ని గ్రామాల అన్నితాండాల బంజారా సభ్యులు సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ప్రభుత్వం సెలవును ప్రకటించాలని కోరారు మండల బంజారా భవనం నుండి ధర్పల్లి ప్రధాన వీధుల గుండా డీజే పాటలు పాడుకుంటూ సాంప్రదాయ దుస్తులు ధరించి నుత్యాలు చేస్తూ ప్రత్యేకంగా తయారు చేసిన బంజారా జెండాను ప్రతి ఒక్క మెంబర్ చేత పట్టుకొని ధరపల్లి అంబేద్కర్ మీదుగా గాంధీ చౌక్ వరకు ర్యాలీగా తల్లి తెలంగాణ విగ్రహం దగ్గర ర్యాలీని ముగించారు

ఈ సందర్భంగా బంజారా బంధువులు మాట్లాడుతూ మాకు ప్రభుత్వం ప్రతి విషయంలో అండగా ఉంది నిధులు కేటాయిస్తుంది దాంట్లో భాగంగానే ప్రభుత్వపరంగా హాలిడే అంటే సెలవు ప్రకటించాలని అలా ప్రకటిస్తే ప్రభుత్వ ఉద్యోగుల ఉన్న మా సోదరులు ఈ కార్యక్రమాలకు హాజరవుతారనీ కోరుతున్నారు ఈ కార్యక్రమంలో మండల బంజారా సంఘం అధ్యక్షులు మంగ్తయా నాయక్, లాల్ సింగ్, బాలు నాయక్, గోపాల్ నాయక్, సరిచేంద్, సేవాలాల్, చేరుతండ గంగాధర్, బాలు, కార్ బారీలు తాండ పెద్దలు తదితరులు పాల్గొన్నారు



# నవనాథ సిద్దుల గుట్టపై శివ స్మరణ





## గుట్టపై రామాలయనికి అధిక సంఖ్యలో భక్తులు శివసత్తులతో మారుమ్రోగిన ప్రాంతం

**ఆర్మూర్, పిబ్రవరి15(ప్రజాజ్యోతి)**

ఆర్మూర్ నవనాథ సిద్దుల గుట్ట పై మారుమ్రోగిన శివ స్మరణ మహాశివరాత్రి రోజున హిందూ ధర్మంలో అత్యంత పవిత్రమైన పర్వదినం. ఈ పవిత్ర శివరాత్రి పండగ ఉపవాసం జాగరణం చేయడం ద్వారా భక్తులు శివకృపకు పాత్రులవుతారని శాస్త్రాలు పేర్కొంటాయి. ఉపవాసం, జాగరణం రెండూ భక్తుని శరీర,మనస్సులపై గాఢమైన ప్రభావం చూపే ఆధ్యాత్మిక సాధనలుగా నిలుస్తాయి.ఉపవాసం అనేది కేవలం ఆహారం తీసుకోకపోవడం మాత్రమే కాదు. ఇది ఇంద్రియ నియంత్రణకు, మనస్సు శుద్ధికి మార్గం. ఉపవాసం ద్వారా శరీర కోరికలు తగ్గి, మనస్సు స్థిరమవుతుంది. కోపం, లోభం, అసూయ, ద్వేషం వంటి దుర్గుణాలను విడిచిపెట్టి, సహనం, వినయం, క్షమ వంటి సద్గుణాలను పెంపొందించుకోవడం నిజమైన ఉపవాసం. శివరాత్రి ఉపవాసం భక్తుని మనస్సును శివధ్యానంలో నిలిపి, ఆధ్యాత్మిక శక్తిని పెంచుతుంది.జాగరణం అనేది నిద్రను త్యజించడం మాత్రమే కాదు, అజ్ఞాన నిద్ర నుండి మేల్కొనడం. సాధారణంగా మనిషి శరీరంగా మేల్కొని ఉన్నా, మనస్సు అజ్ఞానంలో నిద్రలోనే ఉంటుంది. మహాశివరాత్రి రాత్రి జాగరణం చేస్తూ శివనామ జపం, భజనలు, ధ్యానం చేయడం వల్ల మనస్సు శుద్ధి అవుతుంది. జాగరణం ఆత్మజాగృతిని కలిగించి, జీవన లక్ష్యాన్ని గుర్తుచేస్తుంది. ఉపవాసం శరీరాన్ని నియంత్రిస్తే, జాగరణం మనస్సును నియంత్రిస్తుంది. ఈ రెండూ కలిసినప్పుడు భక్తుని లోపల అంతర్ముఖత పెరుగుతుంది.శివరాత్రి ఉపవాసం,జాగరణం ద్వారా భక్తి బలపడుతుంది, ఆధ్యాత్మిక దృష్టి వికసిస్తుంది.అందువల్ల మహాశివరాత్రి ఉపవాసం జాగరణం శరీర శుద్ధికే కాక, ఆత్మోన్నతికి దారి తీసే ఉత్తమ సాధనలుగా భావించబడుతున్నాయి. ఈ పవిత్ర వ్రతాన్ని శ్రద్ధతో ఆచరించడం ద్వారా మన జీవితం శాంతి, స్థిరత్వంఆధ్యాత్మిక ఆనందంతో మనసు నిండుతుంది అని భక్తులు అన్నారు.

# శ్రీలొంక రామలింగేశ్వరుడి సన్నిధిలో భక్తుల వెల్లువ





## మహాశివరాత్రి వేళ శివపార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు

**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 15 (ప్రజాజ్యోతి)**

నిజామాబాద్ జిల్లా రూరల్ పరిధిలోని సిరికొండ మండల కేంద్రానికి సుమారు ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ఉన్న శ్రీలొంక రామలింగేశ్వర ఆలయం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆదివారం భక్తులతో కళకళలాడింది. ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శివపార్వతుల దివ్య కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు.ఉదయం నుంచే ప్రత్యేక అభిషేకాలు, రుద్రార్చనలు, మహానైవేద్యాలు నిర్వహించగా, మధ్యాహ్నం శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని వేదమంత్రాల నడుమ వైభవంగా జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నిజామాబాద్ ఏసీపీ ప్రకాశ్ యాదవ్, రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, డీసీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం వారు దేవుని ఆశీస్సులు పొందుకుని ఆలయ అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు.

సాయంత్రం నుంచి జాగారం కార్యక్రమం ప్రారంభమైంది. భక్తులు రాత్రంతా భజనలు, శివనామస్మరణలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి శివదర్శనం చేసుకున్నారు. ఆలయ ప్రాంగణం విద్యుత్ దీపాలతో అలంకరించబడగా, భక్తులకు తాగునీరు, ప్రసాద వితరణ వంటి ఏర్పాట్లు కమిటీ సభ్యులు చేశారు. మహాశివరాత్రి సందర్భంగా శ్రీలొంక క్షేత్రంలో నెలకొన్న ఆధ్యాత్మిక ఉత్సాహం భక్తులను ఆకట్టుకుంది. శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని తిలకించిన భక్తులు “హర హర మహాదేవ” నినాదాలతో ఆలయాన్ని మార్మోగించారు.



# దూప్య తాండలో సేవాలాల్ మహారాజ్ జయంతి

## ఊయలలో ప్రతిమతో శోభాయాత్ర... డీజే సప్పుడుతో గ్రామం మార్మోగింపు





**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 15 (ప్రజా జ్యోతి)**

సిరికొండ మండలంలోని దూప్య తాండలో బంజారాల ఆరాధ్యదైవం శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతిని తాండ ప్రజలు ఘనంగా నిర్వహించారు. సేవాలాల్ మహారాజ్ చిత్రపటాన్ని ప్రత్యేకంగా అలంకరించి ఊయలలో ఉంచి జగదాంబ గుడి వద్ద నుంచి గ్రామం అవతల కొలువై ఉన్న సంకీమత గుడి వరకు శోభాయాత్రగా తీసుకెళ్లారు.

డీజే సప్పుడుతో సాగిన ఈ ర్యాలీకి తాండ ప్రజలు తండలతండలుగా తరలివచ్చి పాల్గొన్నారు. మహిళలు, యువతులు సంప్రదాయ వేషధారణలో నృత్యాలు చేస్తూ, యువకులు సేవాలాల్ మహారాజ్ జయంతి నినాదాలతో గ్రామాన్ని మార్మోగించారు.

కార్యక్రమంలో తాండ సర్పంచ్ మాలావత్ చందర్ నాయక్, ఆలయ కమిటీ చైర్మన్ మాలావత్ సంతోష్, ఉపాధ్యాయుడు భుక్య రవి, చంద్రశేఖర్, నరేందర్, రవి, రాజు, చందూలాల్, కిసాన్, గులాబ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు. సభ్యులందరూ శోభాయాత్రలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా ఆలయ పూజారి కిసాన్, భుక్య వినోద్ రాథోడ్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ బంజారాల ఐక్యతకు, ధార్మిక చైతన్యానికి ప్రతీకగా నిలిచారని, ఆయన చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. జయంతి వేడుకలతో దూప్య తాండ ఆధ్యాత్మిక ఉత్సాహంతో కళకళలాడింది.

# క్రికెట్ సామాగ్రి వితరణ

**కమ్మర్ పల్లి ఫిబ్రవరి 15,ప్రజా జ్యోతి.**

గ్రామ యువజన సంఘానికి క్రికెట్ సామాగ్రినికమ్మర్ పల్లి మండలం బషీరాబాద్ సర్పంచి బైకాని జమున మహేష్, ఉప సర్పంచి చిలివేరి భూమేశ్వర్, బైకాని ముఖేష్ వితరణ చేసినట్లు సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచి జమున మహేష్ మాట్లాడుతూ యువకులకు క్రీడలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని తెలిపారు. శారీరకంగా ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన సభ్యులు వంకాయల తిరుపతి, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి

**నిజామాబాద్ రూరల్: ఆగస్టు, 15 (ప్రజాజ్యోతి)**

సిరికొండ మండలంలోని మహిపాల్ తాండ గ్రామంలో బంజారాల ఆరాధ్యదైవం శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలను ఆదివారం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే తాండలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు అర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా భజనలు, కీర్తనలు నిర్వహించడంతో పాటు యువత సాంప్రదాయ నృత్యాలతో వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పెద్దలు సేవాలాల్ మహారాజ్ జీవితం, ఆయన బోధించిన నీతి, ఐక్యత, సేవాభావం గురించి వివరించారు. తాండ ప్రజలు కుటుంబ సమేతంగా తరలివచ్చి జయంతి కార్యక్రమంలో పాల్గొని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

కార్యక్రమంలో భాస్కర్, హేమాజీ, గజల్లాల్, మాజీ జడ్పిటిసి మాన్సింగ్, రాజు, రాజేశ్వర్, తిరుపతి, డాన్సింగ్ వార్డ్ మెంబర్ తిరుపతి, గోపి, వాల్యా, బాల్‌సింగ్, పరంగి తదితర తాండవాసులు పాల్గొన్నారు. వారు సేవాలాల్ మహారాజ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని, యువత ఆయన చూపిన



మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. జయంతి వేడుకలతో మహిపాల్ తాండ ఆధ్యాత్మికోత్సాహంతో కళకళలాడింది. గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొనగా, భక్తులు "సేవాలాల్ మహారాజ్ కీ జై" నినాదాలతో తాండను మార్మోగించారు.

# సిరికొండలో కోతుల భయం... గ్రామస్తుల ఆందోళన

## ఇప్పటికే నలుగురికి గాయాలు... తక్షణ చర్యలు కోరుతున్న ప్రజలు

**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 15 (ప్రజాజ్యోతి)**



సిరికొండ మండల కేంద్రంలో కోతుల బెడద రోజురోజుకూ పెరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తోంది. ఇళ్లపై, దుకాణాలపై ఎక్కి సంచరిస్తున్న కోతులు ఒక్కసారిగా ప్రజలపై దాడి చేసి కొరికేస్తున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆదివారం సార్థకాల్ల పోసానినీ గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలో కోతి కొరికినట్లు ఆమె కుమారుడు సార్థకాల్ల గంగాధర్ తెలిపారు. గత కొన్నేళ్లుగా కోతుల సంఖ్య విపరీతంగా పెరిగిపోవడంతో చిన్నపిల్లలు, మహిళలు బయటకు రావడానికి భయపడే పరిస్థితి ఏర్పడిందని చెప్పారు.

కోతుల దాడుల నుంచి రక్షించుకోవడానికి దుకాణదారులు, గృహ యజమానులు ఇనుపకంచెలు ఏర్పాటు చేసుకుంటున్నారు. అయినప్పటికీ సమస్య తగ్గడం లేదని గ్రామస్తులు అంటున్నారు. గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటి నుంచి విరాళాలు సేకరించి కోతులను పట్టించేలా గత



నెలలో తీర్మానం చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ నెల 20వ తేదీ లోపు కోతులను పట్టుకునే బృందాన్ని తీసుకువస్తామని వెల్లడించారు.

అయితే కోతులను పట్టించే చర్యలు ప్రారంభించనున్నారని తెలిసిన తర్వాత నుంచే కోతులు మరింత దాడులకు దిగుతున్నట్లుగా గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. కోతులను పట్టించే నిర్ణయం తీసుకున్న నాటి నుంచి ఇప్పటివరకు దాదాపు నలుగురిని కొరికినట్లు సమాచారం. ఇప్పటికైనా గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు చొరవ తీసుకుని వెంటనే కోతుల బెడదను నివారించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజల భద్రత దృష్ట్యా తక్షణ చర్యలు అవసరమని వారు పేర్కొన్నారు.

# అంగరంగ వైభవంగా జరుపుకునేది మహాశివరాత్రి



**ఇందల్వాయి,( ప్రజా జ్యోతి న్యూస్ ) ఫిబ్రవరి. 15**

మహా శివరాత్రి పండగ అంటేనే వారం రోజుల నుండి ఇల్లును శుద్ధి చేసుకుని ఇంట్లో ఉన్న పరికరాలను శుభ్రపరిచి ఈ పండగను అత్యంత వైభవంగా జరుపుకుంటారు. మండలంలోని గ్రామాలలో శివాలయాలలో ఇతర దేవాలయాలలో శివరాత్రి పండగను భక్తులు భక్తిశ్రద్ధలతో ఉదయం నుండి ఆలయాలకి వెళ్లి పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకుంటున్నారు. పండగ సందర్భంగా ఆలయాలలోకి భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఆలయాలు కిటకిటలాడుతున్నాయి. శివనామ స్మరణాలు, హర హర మహాదేవ శంభో శంకర అంటూ కీర్తనలు, బజనలు, జానపదాలు, ఆట, పాటలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆలయాలను విద్యుత్ దీపాలతో సుందరీ కారణంగా అలంకరించారు. పలుచోట్ల అన్న సత్రాలు నిర్వహిస్తున్నారు. ఇందల్వాయి గ్రామంలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో భక్తులకు అన్న సత్యాన్ని నిర్వహించారు. వివరాలలోకి వెళితే శ్రీ లక్ష్మీనరసింహస్వామి భక్తులు మొదటి రోజే పొద్దున నుండి ఉపవాసం ఉండి సాయంత్రం దేవుడికి నైవేద్యం సమర్పించి ఉపవాసన విరమింప చేస్తారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి శివయ్య భక్తులు మొదటి రోజు నుండి రాత్రి జాగారం చేసి రెండో రోజు ఉదయం శివయ్యకు నైవేద్యం సమర్పించి మొక్కులు సమర్పించి ఉపవాసాన్ని విరమింప చేసుకుంటారు. శివయ్య అంటే కోరిన కోరికలను తీర్చే బోలో శంకరుడుగా కొలుస్తామని భక్తులు చెబుతున్నారు పురాణాలలో సైతం శివయ్య అంటే బోలో శంకరుడు కోరిన కోరగాలను వెంటనే తీర్చేవాడిగా చూపిస్తుంటాయని పేర్కొంటున్నారు.



# మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు

### స్వయంగా పరిశీలించిన పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య



**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 15 (ప్రజా జ్యోతి)**

ఇటీవల జరిగిన కార్పొరేషన్ ఎన్నికల ఫలితాల అనంతరం నేడు నిర్వహించనున్న మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికల సందర్భంగా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు పోలీస్ శాఖ తెలిపింది. ఆదివారం పి. సాయి చైతన్య, ఐపీఎస్, మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. ఎన్నికలు శాంతియుత వాతావరణంలో సజావుగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొనే ఈ ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్య ప్రదేశాల్లో అదనపు పోలీసు బలగాలను మోహరించడంతో పాటు, ప్రవేశ, నిష్క్రమణ మార్గాల వద్ద కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ ఎస్. దిలీప్ కుమార్, 4 టౌన్ ఎస్‌హెచ్‌ఓ ఎస్. సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్‌కు కొండాపూర్ యువకుడు ఎంపిక

### లిబ్రోగా ఐనా మహేష్ ప్రతిభకు ప్రశంసలు

**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 15 (ప్రజా జ్యోతి)**



సిరికొండ మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన ఐనా మహేష్ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికై గ్రామానికి గౌరవం తీసుకువచ్చాడు. ఈ నెల 12 నుంచి 15 వరకు కమ్మరిపల్లిలో నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో లిబ్రో ఆటగాడిగా ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి జట్టులో స్థానం సంపాదించాడు.

రాష్ట్రస్థాయి పోటీలు ఈ నెల 16 నుంచి 18 వరకు వేములవాడలో జరుగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. లిబ్రోగా చురుకైన రక్షణాత్మక ఆటతో జట్టుకు బలం చేకూర్చిన మహేష్ ఎంపిక పట్ల క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికే ఇంటర్ పాలిటెక్నిక్ సౌత్ లెవెల్ పోటీల్లో మూడవ స్థానం సాధించి తన ప్రతిభను చాటుకున్న మహేష్, క్రమశిక్షణతో సాధన కొనసాగిస్తూ రాష్ట్రస్థాయికి ఎదగడం విశేషంగా భావిస్తున్నారు.

మహేష్ ఎంపికపై కొండాపూర్ వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆకుల జగన్, ఉపాధ్యక్షుడు సుమన్, కోచ్ పీర్ రాథోడ్, నరేష్ తదితరులు అభినందనలు తెలిపారు. గ్రామ ప్రజలు కూడా మహేష్ మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

**జక్రాన్ పల్లి , ఫిబ్రవరి 15 ప్రజా జ్యోతి**

జక్రాన్ పల్లి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు భక్తులు తెల్లవారుజాము నుండే శివలింగయ్యను దర్శించుకున్నారు హర హర మహాదేవ శంభో శంకర అంటూ శివనామ స్మరణతో ఆలయం మారుమ్రోగింది ఆలయం వద్ద పెద్ద ఎత్తున భక్తులు బారులు తీరారు ఇతర ప్రాంతాల నుండి భక్తులు రావడంతో ఆలయం కిటకిట లాడింది ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా గుడి కమిటీ , గ్రామ కమిటీ భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు చేశారు అనంతరం రాత్రి శివలింగయ్య స్వామి రతాన్ని గ్రామ వీధుల గుండా ఊరేగించారు . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రొయ్యల లాస్య నరేష్ , ఉప సర్పంచ్ గట్టు వినోద్ , దేవాదాయ కమిటీ సభ్యులు , గ్రామ కమిటీ సభ్యులు , ఆలయ పూజారి శివ , గ్రామ ప్రజలు పాల్గొన్నారు .

